భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం

విశాలాంధ్ర-కోటవురట్ల: ప్రజల భూ సమస్యలను పరిష్కరించడం ప్రధాన లక్ష్యంగా రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ తిరుమల బాబు అన్నారు. శుక్రవారం కైలాసపట్నం గ్రామ సచివాలయం లో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రజలు పాల్గొని వారికి గల వివిధ భూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్ తిరుమలబాబుకి అర్జీలు అందజేశారు. కైలాసపట్నం గ్రామానికి చెందిన గిరిజనుల సాగులో ఉన్న ఆర్ఓఎఫ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని తహసిల్దార్ కి విన్నవించుకున్నారు. గిరిజనులకి స్మశాన వాటిక నిర్వహణకు స్థలం కేటాయించాలని కోరారు. దళితులకు ప్రభుత్వం మంజూరు చేసిన డి పట్టా పాసు పుస్తకాల లో ఉన్న లోటుపాట్లను సరిచేయాలని తాసిల్దార్ కి విన్నవించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదుని పరిశీలించి తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తహశీల్దార్ తిరుమల బాబు రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఊర్ధవరావు ,మండల సర్వేయర్ శ్రీనివాసరావు, స్థానిక విఆర్ఓ రామకృష్ణ, పలువురు రైతులు కోల రమేష్, భీముని మాణిక్యాలరావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు

- ఒక్కో గ్రామ పంచాయతీకి కోటి రూపాయలు నగదు పురస్కారం
- సిబ్బందికి, సర్పంచ్ లకు అభినందనలు
-కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: జిల్లా నుండి రెండు గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం-2024) సాధించి నట్లు కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. డిశంబరు 11వ తేదీన న్యూఢిల్లీలో జరిగే జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు ప్రధానం కార్యక్ర మంలో అవార్డులు అందజేస్తారన్నారు. జిల్లా నుండి నాలుగు గ్రామ పంచాయతీలు నక్కపల్లి మండలం డోనివాని లక్ష్మీపురం, న్యాయంపూడి గ్రామ పంచాయతీ మరియు అనకాపల్లి మండలం నుండి తగరంపూడి, తుమ్మపాల గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయికి ఎంపికకాగా, అందులో రెండు గ్రామ పంచాయతీలు జాతీయ పురస్కారానికి ఎంపిక అయినట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వం తొమ్మిది అంశాలను ప్రామాణికంగా తీసుకొని అవార్డులు ప్రకటించగా నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ నీటి సరఫరా విభాగంలోను, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ పచ్చదనం, పరిశుభ్రత విభాగంలోను అవార్డులు సాధించినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. అవార్డు గెలుచుకున్న పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కోటి రూపాయలు నగదు పురస్కారం అందిస్తుందని, ఆ నిధులతో గ్రామంలో మౌళిక సదూపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాలుగు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులు సాధించగా అందులో రెండు అనకాపల్లి జిల్లా నుండే సాధించడం గర్వించదగ్గవిషయమని తెలిపారు. ఒకే జిల్లాలో రెండు జాతీయ గ్రామపంచాయతీ అవార్డులు సాధించడం చాలా గొప్పవిషయని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, అవార్డుల సాధనకు విశేష కృషి చేసిన జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషారాణి, సిబ్బంది, సర్పంచ్‌లు మరియు పంచాయతీ కార్యదర్శులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పనిచేసి మరిన్ని అవార్డులను సాధించాలని, పథకాల అమలులో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

డా.బీఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి

డిఎస్ఎన్ఎల్‌యు ఉపకులపతి ప్రో. సూర్య ప్రకాశరావు

విశాలాంధ్ర-సబ్బవరం : భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిఎస్ఎన్ఎల్ యు ఉపకులపతి ప్రో. డి సూర్యప్రకాశరావు అన్నారు .మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన భారత రత్న బి. ఆర్. అంబేద్కర్ వర్ధంతి లో ఆయన పాల్గొని అంబెద్కర్ చిత్రపటానికి పూల మాలవెసి నివాళులు అర్పించారు. కార్యక్రమములో రిజిస్ట్రార్ డా. విశ్వచంద్ర నాథ్ మాదాసు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి

విశాలాంధ్ర-సబ్బవరం: భారత రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండలంలోని స్థానిక శ్రీ దుర్గామాంబ కళాసి కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త, మహోన్నత వ్యక్తి డా. బాబాసాహెబ్ అం బేద్కర్ అని అన్నారు. దేశంలోని అట్టడుగు, పేద వర్గాల ప్రజల కోసం ఆయ న ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గామాంబ కలాసి సంఘం అధ్యక్షుడు బర్ల రమణ, ముఠా కళాశాలు తదితరులు పాల్గొన్నారు.

జోగుంపేటలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-గొలుగొండ: భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నర్సీపట్నం డివిజన్ డివిఎంసి సభ్యులు సభ్యులు చిట్ల చలపతిరావు పేర్కొన్నారు. శుక్రవారం గొలుగొండ మండలం జోగంపేట ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చిట్ల చలపతి రావు మాట్లాడుతూ అత్యుత్తమ చదవునునభ్యసించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రచించే అవకాశం కల్పించారని అన్నారు. అదేవిధంగా ఈనెల 8న విశాఖలో నిర్వహించే ఉత్తరాంధ్ర మాలల గర్జన మహాసభకు మండలం నుండి వేలాదిమందిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన సందర్భంగా కోరారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ మందకృష్ణ మాదిగ వర్గాన్ని దగ్గర చేసుకునేందుకే ఎస్సీ వర్గీకరణ చేపట్టారని ఆయన అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ విశాఖపట్నంలో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జోగుంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి జువ్వల దేవుడు బుంగ మాణిక్యం, జువ్వల నారాయణ బుంగ గంగరాజు వార్డు మెంబర్లు కవరాల నర్సింగరావు చెట్ల అప్పలకొండ ఏనుకూరి పాపారావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్ల గంగరాజు తదితరులు పాల్గొన్నారు

మానవ హక్కుల ప్రదాత అంబేద్కర్ : కిలపర్తి

విశాలాంధ్ర-దేవరాపల్లి: మానవ హక్కుల ప్రదాత, సమాజంలో సమానత్వం కోసం అంబేద్కర్ పోరాటం చేశారని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీలోని, నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపిటిసి మొల్లి కృష్ణమూర్తి, వార్డు సభ్యులు కాటపల్లి సృజన తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ ఆశయ సాధన సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో కాటపల్లి అప్పారావు, మచ్చా వీర్రాజు, పతివాడ నాగభూషణం, పరవాడ అప్పారావు, అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు సబ్బవరపు మాలి బాబు, ఉల్లి దేవుళ్ళు, కంచిమాల అప్పారావు, కాటపల్లి అప్పారావు (వెలుగు), కాటపల్లి శ్రీను, సబ్బవరపు రాజబాబు, ఉల్లి శ్రీను, కాటపల్లి దేముడు, కాటపల్లి సన్యాసిరావు, కాటపల్లి ఈశ్వరరావు, గొటివాడ శంకర్, రంధి సన్యాసిరావు, ఉల్లి పరుశురాం, సబ్బవరపు దారప్ప, మొలుగు అప్పారావు, సుదర్శన్, ఎస్.మురళి, కె.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

పాయకరావుపేటలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర -పాయకరావుపేట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు పాయకరావుపేటలో పలు పార్టీలు, సంఘాలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, ధనిశెట్టి మహేష్, దేవవరపు వెంకటేశ్వరరావు, పల్లెల వెంకట్, యజ్జల సత్యనారాయణ, సుందరలత, దోమాడ సుందరం, జొన్నకూటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్, దాసరి రామచంద్రరావు, చిరుకూరి అర్జున్ రావు, బడుగు అచ్చారావు, బోడపాటి లక్ష్మి, జక్కుల సూరిబాబు, సరస్వతి పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో చిరుకూరి పేర్రాజు, పులి చిట్టిబాబు, కాకర అప్పలరాజు, నెలపర్తి స్వామి, ఏనుగుపల్లి శ్రీను, కాకర రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని సత్యవరం గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బోడపాటి శ్రీను, ఏడిద సురేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

గొలుగొండలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -గొలుగొండ: సామాజిక విప్లవ దార్శనికుడు, ప్రపంచ మేధావి రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఏ ఎల్ పురం సర్పంచ్ లోచల సుజాత ఎస్సై వై తార్కేశ్వరరావు అన్నారు. గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ అయినా ఏ ఎల్ పురం గ్రామంలో అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్క రించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు అంబేద్కర్

విశాలాంధ్ర -కోటవురట్ల: అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి రాజ్యాం గంలో అన్ని కులాలు, మతాలు, వర్గాల వారికి సమాన హక్కులను కల్పించి అందరికీ ఆదర్శనీయుడు అయ్యాడని మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం రాట్నాలపాలెం లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కైలాసపట్నం, ఎండపల్లి, తంగేడు, సంకపూరు, కె వెంకటాపురం, కొడవటిపూడి, చౌడువాడ గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పలువురు దళిత నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చీకట్ల భాస్కరరావు, సిద్దాబత్తుల వరహాలరావు, కోటి, లోవరాజు, కుమార్, డి హెచ్ పి ఎస్ నాయకులు నడింపల్లి నూకరాజు, మట్ల గణేష్, త్రిమూర్తులు, సప్పారపు వరహాలు, సప్పారపు సత్తిబాబు పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులు

విశాలంధ్ర -అచ్యుతాపురం : బడుగు , బలహీన వర్గాల ఆశా జ్యోతి , రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ అని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మద్దిల నానాజీ అన్నారు . శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు యుటిఎఫ్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొందుతున్న ఫలాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు . జై భీమ్ లతో జోహార్లు అర్పించారు. అలాగే మండల కేంద్రమైన అచ్యుతాపురంలో అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి శ్రీలక్ష్మి , జిల్లా కార్యదర్శి జి ఎస్ ప్రకాష్ , కె సుభాషిని దేవి , రాష్ట్ర కార్యదర్శి ఎం వి అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణ రాట వేసిన ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర-చోడవరం : డిసెంబర్ 6, స్వయంభూ శ్రీ గౌరీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత కళ్యాణ సుబ్రహ్మణ్య స్వామి వారి షష్ఠి కళ్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా కళ్యాణ ఉత్సవ రాట కార్యక్రమం జరిపించారు. ఏడుగురు పుణ్య దంపతులచే కళ్యాణ మహోత్సవం, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలియజేశారు. వేదమంత్రాలు, పసిడి ముత్తైదువుల నడుమ అంగరంగ వైభవంగా వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణ మహోత్సవ రాట వేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గునూరు పెదబాబు, శివాలయం చైర్మన్ గునూరు సురేష్, సుబ్రహ్మణ్య స్వామి ఆలయ చైర్మన్ భూమిరెడ్డి శ్రీనివాస్, అర్చకులు కొడమంచిలి చలపతిరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, సేవకులు భక్తులు పాల్గొన్నారు.

నేడు యస్. రాయవరం కి హోం మంత్రి రాక

విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశానికి హాజరుకానున్న మంత్రి అనిత

విశాలాంధ్ర-యస్.రాయవరం: శనివారం జరిగే విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం కు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరు అవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని అలాగే పాఠశాల యాజమాన్యం కమిటీ, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని సూచించారు. అందులో భాగంగా యస్. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే సమావేశానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత వస్తున్న సందర్భంగా పాఠశాలలో ఏర్పాట్ల చేసున్నారు. ఏర్పాట్లు ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించడానికి జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు మండల ప్రత్యేక అధికారి మనోరమ, జిల్లా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు, ఎంపీడీవో సత్యనారాయణ, తహసిల్దార్ రమేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం పరిశీలించారు. అనంతరము స్థానిక ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కు పలు సూచనలు చేశారు.

అయ్యన్న స్కూల్ కు జాతీయ అవార్డు

విశాలాంధ్ర -కె.కోటపాడు: స్థానిక అయ్యన్న మీడియం స్కూల్ కు మరో ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు దక్కింది. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఇటి టెక్ ట్రైల్ బ్లేజర్ అవార్డు-2024ను శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, రతన్ టాటా కాన్ఫరెన్స్ హాల్లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ సీఈఓ జె.వీరబ్రహ్మం, టీచర్స్ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి, "అపుస్మా" చీఫ్ మెంటార్ ఎ.కృష్ణారెడ్డి చేతులమీదుగా అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం, డైరెక్టర్ నూర్జహాన్ అందుకున్నారు. రాష్ట్రంలో 25 స్కూల్స్ ను ఉత్తమ పాఠశాలలుగా బ్రెయిన్ ఫీడ్ సంస్థ గుర్తించి అవార్డులు ప్రకటించింది. వాటిలో విద్యారంగంలో ఉత్తమ ప్రభావ వంతమైన స్కూల్ గా, వినూత్నమైన, ప్రయోగాత్మకమైన సృజనాత్మక విద్యావద్ధతులను అవలంబిస్తున్న స్కూల్ గా, మెరుగైన మౌళిక వసతులు కలిగిన స్కూల్ గా అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను బ్రెయిన్ ఫీడ్ సంస్థ గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందచేశారు. తమ స్కూల్ కు జాతీయ స్థాయి అవార్డు రావడం తమకు ఎంతో గర్వకారణంగా ప్రిన్సిపాల్ సుమతి, ఉపాధ్యాయులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

డ్రోన్లతో అసాంఘిక కార్యక్రమాలపై గట్టి నిఘా

కృష్ణదేవి పేట ఎస్సై వై తారకేశ్వరరావు

విశాలాంధ్ర-గొలుగొండ: జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు కృష్ణ దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్కు అసాంఘిక కార్యక్రమాల జరిగే అనుమానిత ప్రాంతాలపై డ్రోన్లు సహాయంతో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని కృష్ణ దేవి పేట ఎస్ఐ వై తార్కేశ్వరరావు అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్కు మరియు అసాంఘిక కార్యక్రమాలు జరుగు అనుమానక ప్రాంతాల్లో డ్రోన్లు సహాయంతో తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. దీనిలో భాగంగానే భీమవరం చెక్‌పోస్ట్ అలాగే కొయ్యూరు గొలుగొండ మండలాల సరిహద్దు ప్రాంతాల్లో కూడా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇకపై నిరంతరం డ్రోన్ల సహాయంతో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్సై తారకేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు

ఆటో-బైకు ఢీ కొని ఒకరు మృతి

విశాలాంధ్ర-కోటవురట్ల: ఆటో బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. వివరాల ప్రకారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామానికి చెందిన ఎం. వరహాలరావు కోటవురట్ల మండలం బి కే పల్లి గ్రామంలో వరి చేను కోత పనులు ముగించుకొని, బైకు పై చెట్టుపల్లి వెళ్తుండగా అన్నవరం జంక్షన్ దాటిన తర్వాత వెనుక నుండి వస్తున్న ఆటో ఢీ కొట్టడంతో వరహాలరావు కింద పడిపోయాడు. దీంతో వరహాలరావు తలకి బలమైన గాయం తగలడంతో విపరీతమైన రక్తస్రావం జరిగింది. అక్కడ ఉన్నవారు 108 కి సమాచారం అందించి నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఢీ కొట్టిన ఆటో వివరాలు తెలియరావలసి ఉందన్నారు.

భూఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పాయకరావుపేట: తమకు చెందిన భూమి ఇతరులు ఆక్రమించుకొని, దౌర్జన్యం చేస్తున్నారని ఎన్. నిర్మల, ఎన్.శ్రీనివాసరావు, కె. శ్రీదేవి పాయకరావు పేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేశవరం రెవెన్యూ పరిధిలోని పట్టాదారు పాస్ పుస్తకాలు, 1 బి, అడంగల్ తమ పేరు మీద ఉన్న భూమిని వేరొకరికి లీజుకు ఇచ్చామని తెలిపారు. లీజుకి ఇచ్చిన భూమిలో వెంకటనగరం గ్రామానికి చెందిన కొందరు వచ్చి ఫల సాయాన్ని ధ్వంసం చేశారని తెలిపారు. దౌర్జన్యం చేసి భూమిని ఆక్రమించుకుంటున్నారని, వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పాత నేరస్తుడు అరెస్ట్

విశాలాంధ్ర-అనకాపల్లి: పలు దొంగతనాలు, చైన్ స్నాచింగ్ కేసులలో నేరస్తుడిగా ఉన్న విజయనగరం జిల్లా,వేపాడ మండలం, సోంపురం గ్రామానికి చెందిన గుమ్మడి సురేష్ అలియాస్ బండ సురేష్ అలియాస్ సూర్య ను నకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు బైక్ దొంగతనాలు, దేవరాపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక బైక్ దొంగతనం కేసులలో అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి ఎం. శ్రావణి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండలంలో తుమ్మపాల గ్రామం, ఏలేరు కాలువ వద్ద అరెస్ట్ చేసి తదుపరి అతని నుండి దొంగతనం చేసిన మూడు కేసులలో 3 బైక్ లను స్వాధీనపరుచుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులే కాకుండా బైక్ దొంగతనాలు, డిక్కి నేరములు, స్నాచింగ్ కేసులలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలలో వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలలో దొంగతనాలు చేసి ఆయా కేసులలో అరెస్ట్ అయినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ విజయకుమార్, ఎస్సైలు వెంకటేశ్వరరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

తగరంపూడి, న్యాయంపూడి పంచాయతీలకు దీన్ దయాళ్ ఉపాధ్యాయ, పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు.

బిఅభినందనలు తెలిపిన ఎంపీ డాక్టర్ సీ.ఎం రమేష్

విశాలాంధ్ర-అనకాపల్లి: కేంద్ర ప్రభుత్వం అందించే దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు పంచాయతీలు అగ్ర స్థానంలో నిలిచి పురస్కారాలు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఒక్క అనకాపల్లి జిల్లాలోనే రెండు పంచాయతీలకు గాను అవార్డు దక్కడం పట్ల అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ. వాటర్ సఫిషియెంట్ విభాగంలో అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలం న్యాయం పూడి పంచాయితీ , క్లీన్ అండ్ గ్రీన్ విభాగంలో అనకాపల్లి మండలం తగరంపూడి పంచాయతీలకు పురస్కారాలు లభించడం పట్ల రెండు పంచాయతీలకు అభినందనలు తెలిపారు.రాష్ట్ర పంచాయతీలకు పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని ఈ క్రమంలో రాష్ట్రంలో పంచాయతీలు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి అన్నారు.ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి పలు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు అని గ్రామ సదస్సుల ద్వారా గిన్నిస్ రికార్డ్స్ ను నమోదు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాష్ట్రము లో పురస్కారాలు సాధించి గొప్ప విజయాన్ని పొందిన నాలుగు పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ క్షేత్ర స్థాయిలో స్థానిక సంస్థల పాలనను బలోపేతం చేసి సుస్థిర అభివృద్ధి సాధనకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా మన రాష్ట్ర గ్రామ పంచాయతీలు దృఢ చిత్తంతో, అంకిత భావంతో పని చేస్తున్నాయి అని పేర్కొన్నారు

మంత్రి నాదెండ్లను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-మాడుగుల: మాడుగుల మండలానికి చెందిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు దయా యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వద్దాదిలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మాడుగుల నియోజకవర్గంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని దాసరి అచ్యుతరావు తెలిపారు.

మరుగుదొడ్లు శుభ్రం చేస్తూ పారి శుద్ధి కార్మికురాలు మృతి

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో కొరుప్రోలు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల టు లోని ఆయాగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు మరుగుదొడ్లు శుభ్రం చేస్తున్న హఠాత్తుగా కుప్పకూలి మృతి చెందింది స్థానికులు అందించిన వివరాలు ప్రకారంగా ఈ పాఠశాలలోనే ఏడిద కుమారి(40) అనే మహిళ రోజువారిగా పాఠశాలలో విధులు నిమిత్తం వచ్చి మరుగుదొడ్లను శుభ్రం చేసే పనులు ప్రారంభించారు. ఆమె ఆమె శుభ్రం చేస్తుండగా పడిపోయిన శబ్దం వినిపించడంతో దగ్గర్లో ఉన్న వారు కలిసి వెళ్లి చూడగా క్రింద పడిపోయి ఉండడం గమనించారు. చూసినవారు ఆమె మృతి చెందినట్లు నిర్ధారించడంతో అధికారులకు ఈ సంఘటన తెలియజేశారు. ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు విద్యాశాఖ అధికారులను అభ్యర్థించారు.

గంజాయి కేసులో ముద్దాయి 10 ఏళ్ల జైలు : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి(రోలుగుంట): గంజాయి కేసులో ముద్దాయికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.1,00,000/- జరిమానా విధిస్తూ విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్పి తుహిన్ సిన్హా తెలిపారు.జిల్లాలో రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామం పడమర దిశలో పాకముందు ఖాళీ స్థలంలో బియ్యాల సత్తిబాబు అనే వ్యక్తి ఏజెన్సీ ప్రాంతం నుండి రెండు గోనె సంచులు ద్వారా గంజాయిని మైదాన ప్రాంతానికి అమ్మకం నిమిత్తం తరలించారు. ఒక్కొక్క గోనె సంచు లో 10 ప్యాకెట్లు మొత్తం 20 ప్యాకెట్లు. ఒక్కొక్క పాకెట్ లో 2 కెజీ లు చొప్పున మొత్తం 40 కేజీలు గంజాయి ఉంది. రాబడిన సమాచారం మేరకు రోలుగుంట ఎస్సై సిబ్బంది దాడి చేసి గంజాయిని స్వాధీనం చేసుకుని రోలుగుంట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 25 /2015 ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు బియ్యాల సత్తిబాబు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తదుపరి విచారణ పూర్తయిన తర్వాత విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం.వెంకటరమణ ముద్దాయి అయిన బియ్యాల సత్తిబాబుకు కు 10 సం.,లు కఠిన కారాగార శిక్ష రూ.1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.1,00,000/- కట్టని ఎడల మరో 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు వారి వాదనలు సమర్థిస్తూ కోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. దర్యాప్తు అధికారి అప్పటి ఎస్సై లను బి. కృష్ణారావు , సిహెచ్ హరికృష్ణ వాదనలు వినిపించిన పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్ రావు ని, రోలుగుంట పోలీస్ సిబ్బందిని,కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది కి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను ఎస్పీ అభినందించారు.

నేడు మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 7వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించు నున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ తిరుపతి రావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు 'విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఒక అడుగు' అను పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

సీఎం చంద్రబాబును కలిసిన దొడ్డి శ్రీనివాసరావు

విశాలాంధ్ర -మునగపాక: విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ తో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.



పాఠశాలలో అభ్యాస సామాగ్రి పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-పాయకరావుపేట: పాఠశాల పండుగ మెగా తల్లితండ్రులు సమావేశం సంసిద్ధ ను మండలంలోని వెంకటనగరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ కే.ఎన్. గాంధీ పరిశీలించారు. తల్లితండ్రుల సమక్షంలో ప్రదర్శించడానికి విద్యార్థుల కొరకు ఉపాధ్యాయుడు హరికృష్ణ తయారు చేసిన అబ్యాసనా సామాగ్రిని పరిశీలించి అభినందించారు. విద్యార్థులకు అందించే హెూలీస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్, తల్లితండ్రులు, అతిధులకు అందజేసేందుకు విద్యార్థులు తయారు చేసిన ఆహ్వాన పత్రికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, ఉపాధ్యాయులు హరికృష్ణ, దొర, వెంకటరమణ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీగా ఎంపికైన న్యాయం పూడి గ్రామం

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో న్యాయం పూడి గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా జాతీయ అవార్డు ఎంపిక కావడంతో ఆ గ్రామస్తులు సర్పంచ్ రెడ్డి వరహాలు ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జాతీయ అవార్డు పొందిన గ్రామాల్లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం నాయంపూడి గ్రామం పంచాయతీ తో పాటు అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామానికి దక్కింది. కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి ప్రధానంగా జలజీవన్ మిషన్ పనులను పరిశీలించడమే కాకుండా గ్రామానికి మంచినీటి కొరత లేకుండా ప్రతిరోజు మంచినీరు అందుతుందా లేదా అనేది పరిశీలించిన మీదట తద్వారా గ్రామ అభివృద్ధి విషయంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ డిపిఓ శిరీష రాణి ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు గ్రామ కార్యదర్శి సచివాలయ సిబ్బంది సమన్వయంతో గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలు ఎంపీటీసీ ఆకేటి గోవిందరావు పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణ సారధ్యంలో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు ఎంపీడీవో సీతారామరాజు పర్యవేక్షణలో న్యాయంపూడి గ్రామంలో ప్రతిరోజు మంచినీటి సరఫరా శానిటేషన్ మంచినీటి పరీక్షలు చేస్తూ ప్రజలకు త్రాగునీరు అందుబాటులోకి తీసుకురావడంతో జాతీయ అవార్డు నాయంపూడి గ్రామం ఎంపికయింది. ఈనెల 11వ తేదీన ఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సర్పంచ్ రెడ్డి వరహాలు అందుకుంటున్నట్లు తెలిపారు. న్యాయంపూడి గ్రామం జాతీయ అవార్డుగా ఎంపిక కావడంతో పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు అభినందించారు

పింఛనుదారులు లైవ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

చోడవరం ఎస్టిఓ మూర్తి

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం తాలూకా యూనిట్ సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ పింఛనుదారులంతా, తమ లైవ్ సర్టిఫికెట్లను వచ్చే ఏడాది (2025) జనవరి 1 నుంచి ఫిబ్రవరి నెలాఖరులోగా సబ్ ట్రెజరీలో గాని ఆన్లైన్లో గాని సమర్పించాలని చోడవరం అధికారి ఏ మూర్తి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు లైవ్ సర్టిఫికెట్ల సమర్పించే తేదీలు మారినందున పింఛనుదారులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఎస్.టి.ఓ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులతో ముచ్చటించిన డిఈఓ

విశాలాంధ్ర-యస్. రాయవరం :మండల కేంద్రమైన ఎస్. రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు ముచ్చడించారు. స్థానిక పాఠశాల కు వచ్చిన సందర్భంగా అక్కడ ఉన్న విద్యార్థినుల వద్ద కు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠ్యాంశాలు వివరిస్తున్నారని ఆరా తీశారు. బాగా చదువుకోవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. అదే సమయంలో ఒక విద్యార్థిని యూనిఫారం కాకుండా కొత్త బట్టలతో రావడంతో పుట్టిన రోజా అని అడిగారు. అవునని చెప్పడంతో ఆ విద్యార్థినికి ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా అక్కడ ఉన్న ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర -యస్. రాయవరం : గ్రామాల్లో భూ సమస్యల పరిష్కరించడానికి గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ మనోరమ అన్నారు. శుక్రవారం మండలంలో లింగరాజుపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. రైతుల నుండి భూ సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు తమ సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ బాబు ,నక్కపల్లి సబ్ రిజిస్టర్ నరసింహమూర్తి ,మండల సర్వేయర్ మూర్తి ,గ్రామ పెద్దలు గోపిరాజు పాల్గొన్నారు.

బాలిక పై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డ కేసులో నిందితుడికి 25 సం॥ల కారాగార శిక్ష

విశాలాంధ్ర-సబ్బవరం: మైనర్ బాలిక పై పలు మార్లు అత్యాచారం పాల్పడిన కేసులో నిందితుడికి 25 సం.,కారాగార శిక్ష మరియు రూ.1,25,000/- జరిమానా విశాఖపట్నం, పోక్సో కోర్టు తీర్పునిచ్చారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా శుక్రవారం తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి.తేదీ.07.07.2022 న మండలంలోని సబ్బవరం సాయి నగర్ కాలనీ కి చెందిన మైనర్ బాలికను సాయి నగర్ కాలనీ కి చెందిన నిందితుడు తాంబరి త్రినాథ్ పలు మార్లు అత్యాచారం చేసినట్లు అభియోగం. (మైనర్ బాలిక తండ్రి చనిపోవడం తో బాలిక తల్లి, తాంబరి త్రినాథ్ ను రెండో వివాహం చేసుకొన్నారు).బాధితురాలు ఈ అత్యాచారం చేసినట్లు విషయం వాళ్ళ అమ్మ కి చెప్తే వాళ్ళ అమ్మని చంపేస్తా నని నిందుతుడు భయపెట్టడం తో చెప్పలేదు. సెలవులు కి వాళ్ళ పెద్దమ్మ గారి ఇంటికి వెళ్ళినపుడు వాళ్ళ అమ్మ ఇంటికి రమ్మని చెప్పడానికి ఫోన్ చేయడంతో అప్పుడు ఆ అమ్మాయి ఒక లెటర్ రాసి పెద్దమ్మ గారి ఇంట్లో పెట్టింది. ఆ లెటర్ వాళ్ళ పెద్దమ్మ వాళ్ళు చూసి ఆడగగా అప్పుడు జరిగిన విషయాన్ని వాళ్ళకు చెప్పింది. అప్పుడు బాధితురాలు వాళ్ళతో పాటు పోలీసుల్ని ఆశ్రయించగా, జూలై 7న పోక్సో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగిన ఆధారాల్ని కోర్టు ముందుంచారు. దీంతో నేరం రుజువు కావడంతో నిందితుడు తాంబరి త్రినాథ్ కు 25 సం.,లు కారాగార శిక్షతో పాటు రూ.1,25,000/- జరిమానా విధిస్తూ మరియు ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని పోక్సో కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.ఆనంది బుధవారం తీర్పు ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఆ సొమ్ము చెల్లించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు మహిళలు, బాలికలపై జరిగిన నేరాలను ప్రయారిటీ కేసులో భాగంగా ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి, కోర్టులో నేరాభియోగపత్రం సమర్పించి, కోర్టులో విచారణ త్వరగా వచ్చే విధంగా జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యల తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో స్పెషల్ పీ.పీ.పోక్సో కోర్టువారి వాదనలు సమర్థిస్తూ విశాఖపట్నం, పోక్సో కోర్టు జడ్జి తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఈ కేసు దర్యాప్తు అధికారులైన సబ్బవరం పి.ఎస్ అప్పటి ఇన్స్పెక్టర్,ఆర్.వి.వి.యస్.యస్.చంద్రశేఖర్ , దర్యాప్తు అధికారి మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ మళ్ల మహేశ్వరరావు మరియు వాదనలు వినిపించిన స్పెషల్ పీ.పీ.పోక్సో కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచి, నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

మామిడి తోటల రైతులకు పంటల బీమా పథకం పై అవగాహన

జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి ప్రభాకర్

విశాలాంధ్ర-సబ్బవరం: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనకాపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి ప్రభాకర్ అన్నారు. మండలంలోని స్థానిక జాగృతి కార్యాలయంలో మండల అమృత పల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మామిడి తోటల పంటల భీమా పథకం పై అవగాహన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అయన ముందుగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక నష్టాల నుంచి రైతులను ఆదుకుంటుదన్నారు. ఈ పథకానికి రబీ సీజన్ 2024-2025 సం నికి గాను జిల్లాలో మామిడి పంటలకు కూడ పంట నష్టం బీమా అమలు చేస్తుందన్నారు.రాష్ట్రంలో 15 జిల్లాల్లో అమలవుతున్న పథకంలో చేరేందుకు ఈ నెల 15 వ తేదీ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మామిడి రైతులకు ఎకరాకు కనిష్టంగా రూ.33 వేల నుంచి గరిష్టంగా రూ. 45 వేల ఎగ్రిఎగేంం పొందవచ్చునన్నారు. దీనికి ప్రీమియంగా ఒక ఎకరాకు రూ.1650/- నుంచి రూ. 2500/- చెల్లించాలన్నారు, భీమా పొందేందుకు దగ్గరలో ఉన్న బ్యాంకులు గానీ, కామన్ సర్వీస్ సెంటర్స్ బీమా కంపెనీ నియమించిన ఎఫ్ సి ఓ ల నుండి నేరుగా పి ఎం ఎఫ్ బి వై మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చునన్నారు. దీనికోసం బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్, భూమి పాస్ బుక్ జిరాక్స్, పంట వేసిన ధృవీకరణ పత్రం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ కిరణ్మయి, అమృత ఎఫ్ పీ సి సీఈవో కే ఎల్ ఎం మౌక్తిక, జిల్లా కోఆర్డినేటర్ వెంకట గణేష్, ప్రతినిధి మోహన్, మరియు జాగృతి సంస్థ ద్వారా 6మండలాల్లో ఏర్పాటైన రైతు ఉత్పత్తిదారుల కంపెనీల సీఈవోలు పాల్గొన్నారు.

ఏ.పి. బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.270. 61 కోట్లు బడ్జెట్ కేటాయించడం హర్షణీయం

ఏ.పి. బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ సమన్వయకర్త కొమ్మనమంచి నరసింహమూర్తి ...

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్ర బడ్జెట్లో ఏ.పీ బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ. 270.61 కోట్లు కేటాయించడం ఎంతో హర్షనీయమని ఉమ్మడి విసా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ సమన్వయకర్త కొమ్మనమంచి నరసింహమూర్తి అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహమూర్తి మాట్లాడుతూ టిడిపి విడుదల చేసిన బడ్జెట్ పట్ల బ్రాహ్మణులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. టిడిపి హయాంలో సీ.ఎం చంద్రబాబు బ్రాహ్మణుల అభ్యున్నతికి, ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా 2014లో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. 2014 నుంచి 2019 వరకు ఏ.పీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వివిధ పథకాల రూపంలో బ్రాహ్మణులకు చేయూతనందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు. గడచిన ఐదు సంవత్సరములు కాలంలో వైకాపా అధికారంలోకి వచ్చి బ్రాహ్మణ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసిందని, వైకాపా ప్రభుత్వంలో ఒక్క పథకం కూడా కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు అందలేదని దుయ్యబట్టారు. కానీ కొందరు బ్రాహ్మణ వైకాపా నేతలు వైకాపా నుంచి నిధులు ఇచ్చామని డ్రామాలు ఆడి మాజీ సీఎం జగన్ ఫోటోలు కు పాలాభిషేకం చేసి బ్రాహ్మణులను మోసం చేశారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రాహ్మణ కార్పొరేషన్ ను పునరుద్ధరించి, బడ్జెట్లో 270.61 కోట్లు కేటాయించడం తెలుగుదేశం పార్టీకి, సీఎం చంద్రబాబుకు బ్రాహ్మణుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలియజేశారు అన్నారు గత ఐదేళ్లలో వైకాపా పాలనలో బ్రాహ్మణులకు మేలు జరగకపోగా బ్రాహ్మణ అర్చక పురోహితులపై దౌర్జన్యాలు, అవమానాలు పెరిగాయని తెలిపారు. బడ్జెట్లో అత్యధిక శాతం బ్రాహ్మణ కార్పొరేషన్ కు సంక్షేమానికి కేటాయించడం సీఎం చంద్రబాబునాయుడు బ్రాహ్మణుల పట్ల చూపిన ఆదరణ కు రాష్ట్రంలో ఉన్న బ్రాహ్మణులు అందరము రుణపడి ఉంటామని, బ్రాహ్మణులందరి తరపున పత్రికా ముఖంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

అబివృద్ధికి అమాడదూరంలో మాడుగుల

బడాబాబుల చేతుల్లో ప్రభుత్వ భూములు

విశాలాంధ్ర - మాడుగుల: మాడుగుల మండల కేంద్రం అబివృద్ధికి అమాడదూరంలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు, శుక్రవారం ఆయన మాట్లాడుతూ పేరుకు నియోజకవర్గం కేంద్రం అయిన పాలకులు అబివృద్ధిలో తొక్కి పెట్టిసారని, తెలిపారు, గతంలో కస్తూరిభ పాఠశాల మంజూరు అయితే స్థలం లేదన్నారు. సాగరం గ్రామానికి పంపించేసారని తెలిపారు. మోడల్ స్కూల్ మంజూరు అయితే స్థలం లేదంటే వెరె ప్రాంతానికి వెళ్లి పోయిందని తెలిపారు. డిగ్రీ కాలేజికి నేటికీ సరియైన స్తలం కేటా ఇంచలేక పోయారని తెలిపారు ఇప్పుడు స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరు అయితే స్థలం కేటాయింపు చేయలేని పరిస్థితి లో ఉన్నారని తెలిపారు, దీనికి ప్రదాన మైన కారణం మాడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ, దేవదాయ, సీలింగ్, ఇనామి, భూములన్ని బడాబాబుల చేతుల్లో ఉండడమే కారణమన్నారు, ప్రభుత్వ నుండి వచ్చే అన్ని రకాలుగా సౌకర్యాలు మాడుగుల కేంద్రానికి అవకాశాలు వచ్చినప్పటికీ సద్వినియోగం చేసుకోక పోవడంతో, యువతి యువకులకు ఉపాధి వ్యాపార సంస్థలు వెనుక బడి పోతున్నాయని తెలిపారు మరోవైపు ఎ,పార్టీ అదికారంలోకి వచ్చిన భూ అక్రమణ దార్లును ఎమిచేసిన ఓటు బ్యాంకు పోతుందని మండల కేంద్రంలో ఓటర్లు ను వాడుకోని వదలి పెట్టెస్తున్నారని తెలిపారు, కానీషం మాడుగుల కేంద్రంలో రాత్రి పూటలా బస్సు నైట్ హాల్ట్ కూడా ఉండలేని పరిస్థితి లో నియోజకవర్గం కేంద్రం ఉంది అంటే ఎంత వెనుకబటులో ఉందో అర్థం చేసుకోవచ్చు నని తెలిపారు, గతంలో పాడెరు వెళ్ళే బస్సులు వయా మాడుగుల మీదుగా వెళ్ళివని అవికూడ వెళ్ళలెని పరిస్థితి ఉందన్నారు, ప్రభుత్వ దూర ద్రుష్టి తో అలోచించి బడాబాబుల నుండి భూములు తీసుకో వాలని లెదా అవసర మైతె కోనుగోలు చేసి అయిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేయాలని మాడుగుల మండల కేంద్రాన్ని అన్నివిదాలుగా అబివఅద్ధి చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

కబ్జాకు గురైన 92 సర్వే నెంబర్...

తహశీల్దారు దృష్టికి తెచ్చిన టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర-నాతవరం: ములగపూడి బెన్నవరం గ్రామంలో సర్వే నంబర్ 92 కబ్జాకు గురైందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ తహశీల్దారును కోరారు. శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంను ములగపూడి బెన్నవరం పంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ ములగపూడి పంచాయతీలో సర్వేనెంబర్ 92 నందు, సుమారు ఆరు ఎకరములు పైచిలుకు భూ ఆక్రమణ జరిగిందని తహశీల్దార్ ఎ .వేణుగోపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నందిపల్లి వెంకటరమణ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పాత చెరువును కొంతమంది పెద్ద వ్యక్తులు ఆక్రమించుకొని, స్థలాలుగా చేసుకొని , అమ్ముకొని కాసుల రాబడుతున్నారని, 92 సర్వే నెంబర్ నందు ఆరు ఎకరములు పైబడి భూమి కబ్జాకు గురైందని అన్నారు. ఈ భూమిని ప్రభుత్వం వారు తీసుకొని పేదల ఇండ్ల స్థలాలకు గాని, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటివి చేపట్టాలని తహశీల్దారును కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ బిజెపి మండల అధ్యక్షుడు లాలం వెంకటరమణ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి న్యాయపరమైనవి ఉంటే తక్షణమే న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇలా ప్రజలిచ్చిన అర్జీలు బుట్ట దాఖలు అయ్యాయని , నేటి కూటమి ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు . తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో మా దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు భూ సమస్యలపై ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఈ రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శిరీష రాణి, ఎంపీపీ లక్ష్మణమూర్తి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు లాలం వెంకటరమణ రావు , మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సిరసపల్లి నర్సింగరావు, సర్పంచ్ మార్తి నాగమణి, ఎంపీటీసీ తమరాన లోవకుశ, గ్రామ తెలుగుదేశం నాయకులు పెట్ల వెంకట కిరణ్ జ్యోతి, తమరాన శ్రీను , సత్యంబాబు, రెవెన్యూ అధికారులు,అధిక సంఖ్యలో అర్జీదారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

విశాలాంధ్ర-కే.కోటపాడు: భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తాసిల్దార్ పీ.భాగ్యవతి తెలిపారు. మండలంలోని చౌడువాడ గ్రామంలో శుక్రవారం తొలి రెవెన్యూ సదస్సు జరిగింది. గ్రామ సర్పంచ్ దాడి ఎరుకునాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వివిధ భూ సమస్యలపై 8 అర్జీలను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా భాగ్యవతి మాట్లాడుతూ గ్రామాల్లోని భూ సమస్యలను రెవెన్యూ సదస్సులో అధికారులకు తెలియజేస్తే తగిన పరిష్కారం చూపిస్తామన్నారు. మండల ప్రత్యేక అధికారి పూర్ణిమ దేవి వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మండల సర్వేయర్ రామచంద్రమూర్తి వీఆర్వోలు పూడి సురేష్ శేషగిరి అనంత్ గౌరీ శంకర్ ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

తాసిల్దార్ పి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-గొలుగొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రెవెన్యూ సదస్సులను మండలంలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో తాసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి నుండి డిసెంబర్ 8 వరకు రెవిన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ గ్రామాల్లో ఉన్న రైతులు భూ సమస్యలపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న ఆయా రెవిన్యూ గ్రామాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అని సందర్భంగా కోరారు.

జానకిరాంపురంలో శ్మశాన వాటికకు మార్గం ఏర్పాటుచేసిన రెవిన్యూ అధికారులు

విశాలాంధ్ర-గొలుగొండ: పప్పుశెట్టి పాలెం పంచాయితీ శివారు గ్రామం జానకిరాంపురం లో స్మశాన వాటికకు మార్గం ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు. గతవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదుతో తహసిల్దార్ శ్రీనివాసరావు నేరుగా వచ్చి పరిశీలించి అనువైన మార్గం ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ సిబ్బందికి ఆదేశించారు. దీంతో గ్రామస్తులంతా సంయుక్తంగా ముందుకు వచ్చి ఈ మార్గం కావాలని కోరడంతో రైతులను ఒప్పించి తహసిల్దార్ మార్గం ఏర్పాటుకు సుగమం చేశారు. దీంతో గత 60 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం దొరికింది. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ మార్గం కు ఆటంకం ఏర్పడుతుండడంతో రెవిన్యూ అధికారులు. ఒప్పించారు. దీంతో రామము నుండి స్మశాన వాటిక వాటిక వరకు మార్గం రెండు రోజుల్లో ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా సంయుక్తంగా పనిచేసే డబ్బులు వేసుకొని మిషన్ ఏర్పాటు చేసి రోడ్డు సిద్ధం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు అందించిన సహకారం పై గ్రామస్తులంతా కృతజ్ఞతలు తెలిపారు,. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ రాయపరెడ్డి భగవానులు, రైతులు మాకిరెడ్డి పట్టాలు, నిద్ర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మెగా తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధికారి "శశిదేవి"

విశాలాంధ్ర-నక్కపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శనివారం అన్ని పాఠశాలల్లో నిర్వహించే మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటులను శుక్రవారం ప్రాజెక్టు డైరెక్టర్ శశి దేవి పరిశీలించారు. మండలం లో అన్ని పాఠశాల లో పర్యటించిన ఆమె ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ నరేష్ ,వేమగిరి నూకరాజులు ఆధ్వర్యంలో అడిగి తెలుసుకున్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాట్లు ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు అన్ని ఏర్పాట్లు ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం గురించి పలు సూచనలు చేసారు. షెడ్యూల్ ప్రకారం పాఠశాల లో కార్యక్రమ జరగాలని తెలిపారు. కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలకు మండల స్థాయి అధికారి వారిని కార్యక్రమం ను పరిశీలకులుగా నియమించామని చెప్పారు. పాఠశాల లో అన్ని ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేస్తూ ముందుగా ఎండిఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శశిదేవి మాట్లాడారు. ఎక్కడ ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సక్రమంగా జరిగేటట్లు చూడాలని సూచించారు. సీనియర్ అసిస్టెంట్ జ్యోతి ఉన్నారు.

పైడిపాలలో రెవెన్యూ సదస్సు



విశాలాంధ్ర-మాకవరపాలెం :రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాకవరపాలెం మండలం ప్రత్యేక అధికారి రామ్మోహన్రావు అన్నారు.ఈ మేరకు పైడిపాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలన్నారు వాటిని సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు అన్నారు. ఈ సందర్భంగా రైతులు సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి టి సోమశేఖర్ ఆర్ ఐ జెట్టి పైడిపాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిద్ధాబత్తుల శ్రీను వీఆర్వోలు సూర్యనారాయణ, రమణ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శిశు-వికాసం పై మంగవరంలో ర్యాలీ



విశాలాంధ్ర-పాయకరావుపేట: శిశు-వికాసం పై మండలంలోని మంగవరం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలికలు చదువుకోవటం వల్ల ఉపయోగాలు, దత్తత, లైంగిక వేధింపులు, చట్టాలు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిషా, మహిళా పోలీస్ తోట సాయి చరిష్మా, లోవరాజు, హెచ్ఎం విజయలక్ష్మి, అప్పలనర్స, గోవిందమ్మ, రాజేశ్వరి, సింహాచలం, మహాలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.